ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G),
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 09-01-2026 సంపుటి : 1 సంచిక :202 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రాజధాని రైతులకు రుణమాఫీ..!!

- రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తాం
- మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలి
- ఈనెల 6వ తేదీ వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని మంత్రి ప్రకటించారు
- రూ.1.50లక్షల వరకు దీన్ని వర్తింపజేస్తాం..
- రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారు : మంత్రి నారాయణ



**అమరావతి :** రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. తుళ్లూరు మండలం వడ్డమానులో రెండో విడత భూ సమీకరణ ప్రక్రియను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాజధాని ప్రాంత రైతులకు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణకుమార్ కోరారన్నారు. ఇప్పుడే సీఎం చంద్రబాబుతో మాట్లాడానని.. దానికి ఆయన అంగీకరించారని చెప్పారు. ఈనెల 6వ తేదీ వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని మంత్రి ప్రకటించారు. రూ.1.50లక్షల వరకు దీన్ని వర్తింపజేస్తామని తెలిపారు. రైతుల

..2వ పేజీలో



పోలవరం ప్రాజెక్టును సందర్శించిన

## సీఎం చంద్రబాబు

**నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న సీఎం**

**ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించిన సీఎం**

**పోలవరం:** ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిని సీఎం అడిగి తెలుసుకున్నారు. కాఫర్ డ్యామ్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్-1, 2 పనుల వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పరిసరాలను సీఎం పరిశీలించారు. చంద్రబాబుకు మంత్రి నిమ్మల రామానాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిన

## అల్పపీడనం..!!

భారీ వర్షాలు?

..2వ పేజీలో




## నీళ్లపై రాజకీయాలు చేయొద్దని...

# తెలంగాణను కోరుతున్నా..!!

- గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి..
- పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదు..
- సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు
- నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నా..
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు...
- అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి..
- తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి
- ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు
- భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు..
- ఆర్డీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం
- దేవాదులను మరింత ముందుకు తీస్కుళ్లండి.. ఎవరు వద్దన్నారు?
- గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది..
- గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి...
- దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు...
- నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది
- కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం
- కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు
- రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు..
- అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు
- సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో

**పోలవరం:** గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని




ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నా. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్డీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీస్కుళ్లండి.. ఎవరు వద్దన్నారు? ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా? ఆరోజు మంజీరాకు నీళ్లు తీస్కుళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయి.

**వైకాపా వల్లే పోలవరం ఆలస్యం..** గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం

## భారతదేశాన్ని తక్కువ అంచనా...

# వేయకండి..!!


**బ్రిటన్ జపాన్‌లను అధిగమిస్తోంది.. త్వరలోనే..!**

- భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది
- ఇది 2026 ఆర్థిక సంవత్సరంలో 7.3 శాతం కంటే కొంచెం తక్కువగా ఉంది
- డిమాండ్‌కు మద్దతుగా నిర్ణయాత్మక విధాన మార్పు వృద్ధిని పెంచుతుంది

2లో

ఇది 2026 ఆర్థిక సంవత్సరంలో 7.3 శాతం కంటే కొంచెం తక్కువగా ఉంది. డిమాండ్‌కు మద్దతుగా నిర్ణయాత్మక విధాన మార్పు వృద్ధిని పెంచుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ పేర్కొన్నారు. 2025లో భారతదేశం ఆదాయపు పన్ను ఉపశమనాన్ని అందించింది. వస్తువులు, సేవల పన్ను (GST)ని హేతుబద్ధీకరించింది. అన్ని రకాల పన్నులను సరళీకృతం చేసింది.. ద్రవ్యతను పెంచడంపై దృష్టి పెట్టింది. వినియోగానికి మద్దతుగా RBI రెపో రేటును మొత్తం 125 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2021లో భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ 2027 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంటుందని అంచనా వేసింది. పెట్టుబడి బ్యాంకు భారతదేశ వాస్తవ GDP వృద్ధి 2027 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతంగా ఉంటుందని అంచనా వేసింది.



## రైతులకు ఏపీ ప్రభుత్వం అదిరిపోయే


# గుడ్‌న్యూస్..!!

**ఈ సంక్రాంతి కానుక మీకు అందిందా?**

**మీ భూమి-మీ హక్కు పేరుతో రైతులకు కొత్త పాస్ పుస్తకాల అందజేస్తుంది**

**రైతులకు పాస్ పుస్తకాలను అందజేయాలని అధికారులకు కీలక ఆదేశాలను జారీ**

కొత్త సంవత్సరం వేళ రాష్ట్రంలోని రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతుల్లో నమ్మకం, భరోసా కల్గించేలా మీ భూమి-మీ హక్కు పేరుతో రైతులకు కొత్త పాస్ పుస్తకాల అందజేస్తుంది. ఈ నెల 2వ తేదీ నుంచి మొదలైన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు.. ఎలాంటి తప్పులు లేకుండా గ్రామసభల్లో నిర్ధారించుకున్న తర్వాతే రైతులకు పాస్ పుస్తకాలను అందజేయాలని అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేశారు.



రైతుల్లో నమ్మకం, భరోసా కల్గించేలా కొత్త పాస్ పుస్తకాలను అందచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తప్పులు లేకుండా రికార్డులను సరి చేసి కొత్త పాస్ పుస్తకాల పంపిణీ జరగాలని ఆదేశించారు. ఈ నెల 2వ తేదీ నుంచి మొదలైన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సీఎం చంద్రబాబు సమీక్షంచారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల్లో నమ్మకం, భరోసా కలగాలి. భూ రికార్డుల్లో గతంలో జరిగిన తప్పులను సరిదిద్దాలని. కొత్త పాస్ పుస్తకాలను ముద్రించే ముందుగానే గ్రామసభల్లో ఆయా రైతుల నుంచి భూ వివరాలు నిర్ధారించుకోవాలన్నారు. ఆ తర్వాతే కొత్త పాస్ పుస్తకాలను ముద్రించి.. రికార్డులను తారు మారు చేయడానికి ఆస్కారం లేని

..2వ పేజీలో

## బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిన....

# అల్పపీడనం..!!... భారీ వర్షాలు?

ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ప్రాంతమైన తూర్పు-భూమధ్యరేఖ హిందూ మహా సముద్రంలో మంగళవారం (జనవరి 6) అల్పపీడనం ఏర్పడిన సంగతి తెలిసిందే. అదే ప్రాంతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం ప్రస్తుతం వాయు గుండంగా బలపడింది. ఈ మేరకు నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారినట్లు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది..

**అమరావతి :** బుధవారం (జనవరి 7వ తేదీన) ఉదయం 8.30 గంటలకు ఆగ్నేయ బంగాళాఖాతంలో అంటే 4.8ఠీ ఉత్తర అక్షంశం, 88.2ఠీ తూర్పు రేఖాంశం వద్ద అల్ప పీడనం వాయుగుండంగా బలపడింది. పోట్స్‌విల్లే (శ్రీలంక)కి తూర్పు-ఆగ్నేయంగా 740 కి.మీ., బట్టికలోవాకు తూర్పు ఆగ్నేయంగా 790 కి.మీ (శ్రీలంక), ట్రింకోమలీకి తూర్పు-ఆగ్నేయంగా 880 కి.మీ (శ్రీలంక) కారైకాల్ (తమిళనాడు)కి ఆగ్నేయంగా 1150 కి.మీ మరియు చెన్నైకి దక్షణ-ఆగ్నేయంగా 1270 కి.మీ. (తమిళనాడు) దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది రానున్న 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే




అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఇది వచ్చే 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా నైరుతి బంగాళాఖాత ప్రాంతానికి కదిలే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య, తూర్పు దిశగా బలమైన గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణం ఏ విధంగా ఉంటుందో తెలిపింది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ �a యానాంలలో ఈరోజు, రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. దక్షణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లో ఈరోజు, రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి కూడా పొడి వాతావరణమే ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలో ఈరోజు, రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. కాగా రాగల 5 రోజుల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో కనిష్ట ఉష్ణోగ్రతల నమోదులో గణనీయమైన మార్పు ఉండబోదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు వాయుగుండం ప్రభావంతో తమిళనాడు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## నీళ్లపై రాజకీయాలు చేయొద్దని తెలంగాణను కోరుతున్నా...

**(మొదటిపేజి తరువాయి)** ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి



తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం" అని సీఎం అన్నారు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు... భూములు ఇస్తే తప్పేంటి?: నారా లోకేశ్

**విశాఖపట్నం:** అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేకపోయిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని



తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. "అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలి. ఆర్థిక రాజధాని విశాఖే. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం" అని లోకేశ్ స్పష్టం చేశారు.

**నీటి వివాదంపై..** "సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటి? తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

## భారతదేశాన్ని తక్కువ... అంచనా వేయకండి..!!

**(మొదటిపేజి తరువాయి)** అవతరించింది. ఈ సమయంలో భారతదేశం బ్రిటన్‌ను అధిగమించి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అప్పటి నుండి భారతదేశం వేగం కొనసాగుతోంది. గత 25 సంవత్సరాలుగా భారతదేశం 6.4 శాతం, చైనా 8.0 శాతం కంటే వెనుకబడి ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో ఈ ధోరణి మారిపోయింది. అందుకే భారతదేశం గత సంవత్సరం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత శుక్రవారం (జనవరి 02, 2026), SBI మ్యూచువల్ ఫండ్ భారతదేశ నామమాత్రపు GDP వృద్ధి రేటు 2026-27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 11 శాతానికి, వాస్తవ +ఖూ వృద్ధి సుమారు 7.2 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. ప్రభుత్వ విధాన మార్పులు, మెరుగైన, ఖరీదైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే ప్రజల ధోరణి పెరుగుతున్న కారణంగా రాబోయే సంవత్సరాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా ఉంటాయని ాదీ× మ్యూచువల్ ఫండ్ నివేదిక పేర్కొంది. అయితే, ఈ కాలంలో ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు సవాలుగా మారవచ్చు. ఇండియన్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్ (ఇండ్-రా) మంగళవారం నాడు భారత ఆర్థిక వ్యవస్థ 2026-27 ఆర్థిక సంవత్సరంలో (2027 ఆర్థిక సంవత్సరం) 6.9 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. అయితే, ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన 7.4 శాతం వృద్ధి రేటు కంటే తక్కువ.

## ఆ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### పాఠశాలల సెలవులు పొడిగింపు!

**విద్యార్థులకు సెలవులు వస్తున్నాయంటే చాలు ఎగిరి గంతులేస్తారు. ఈ జనవరి నెలలో చలి తీవ్రత, అలాగే పండగల సీజన్. దీని కారణంగా విద్యార్థులకు భారీగా సెలవులు ఉండనున్నాయి.**

విద్యార్థులకు సెలవులు వస్తున్నాయంటే చాలు ఎగిరి గంతులేస్తారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండగ సెలవులు ఉంటే.. ఇతర రాష్ట్రాల్లో చలి గాలుల తీవ్రత కారణంగా



పాఠశాలలకు సెలవులను ప్రకటిస్తున్నారు. అయితే కొన్ని తీవ్రమైన చలి గాలుల కారణంగా పంజాబ్ రాష్ట్రంలో సెలవులను పొడిగించింది ప్రభుత్వం. ఇప్పటికే శీతాకాల సెలవులు కొనసాగుతున్నాయి. పైగా చలి గాలుల తీవ్రత కారణంగా ఈ సెలవులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో చలి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంజాబ్ ప్రభుత్వం అన్ని పాఠశాలలకు శీతాకాల సెలవులను జనవరి 13 వరకు పొడిగించింది. ఈ పాఠశాలల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, గుర్తింపు పొందిన పాఠశాలలు ఉన్నాయని పిటిఐ నివేదించింది. పిల్లలు, సిబ్బంది ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యా మంత్రి హర్జోత్ సింగ్ బెయిన్స్ తెలిపారు.

# రైతులకు ఏపీ ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** విధంగా కొత్త పాస్ పుస్తకాలను తీర్చిదిద్దాలన్నారు. ఎవ్వరూ ట్యాంపర్ చేయకుండా, నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేయకుండా పాస్ పుస్తకాలను ముద్రించాలన్నారు. పాస్ పుస్తకాల ముద్రణలో ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తలను రైతులకు అర్థమయ్యేలా చెప్పాలని ముఖ్యమంత్రి సూచించారు.

**మీ భూమి-మీ హక్కు...** మీ భూమి-మీ హక్కు ఇది రైతులకు ప్రభుత్వం కల్పించే భరోసా. ప్రస్తుతం ఇస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా తమ భూమి భద్రంగా ఉందా..? లేదా..? అనే విషయాన్ని రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. రికార్డుల్లో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తే కచ్చితంగా భూ యజమాని అనుమతితోనే జరగాల్సి ఉంటుంది. రికార్డులు భద్రంగా ఉండేలా కొత్త పాస్ పుస్తకాలను ముద్రించాం. ఈ విషయంలో ప్రభుత్వం



తీసుకున్న చర్యలను రైతులకు వివరించాలి. భవిష్యత్తులో రెవెన్యూ శాఖ ప్రమేయం లేకుండానే రైతులు వారికి అవసరమైన పాస్ పుస్తకాలను ఆన్ లైన్లో పొందే విధానాన్ని అమలు చేయాలి. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో టెక్నాలజీని వినియోగించుకోవాలని సీఎం వివరించారు.

**6.07 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ...** పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సమీక్ష సందర్భంగా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పంపిణీ విధానాన్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 2వ తేదీ నుంచి ఇప్పటి వరకు 6.07 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని సీఎంకు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాల మీద రాజముద్ర, క్యూఆర్ కోడ్ వేయడంతోపాటు.. మీ భూమి-మీ హక్కు, జై భారత్.. జై తెలుగుతల్లి అనే నినాదాలు కూడా ముద్రించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## తెలంగాణ రైతు భరోసా పథకానికి ఎవరు అర్హులు?

**తెలంగాణ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తోంది. ఈ పథకం కింద రైతులు ఏడాదికి రెండు విడతలుగా మొత్తం 12 వేల రూపాయలు పొందుతున్నారు. అయితే ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు నియమ నిబంధనలు ఉన్నాయి?**

తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. భూమి ఉన్న రైతు ఈ పథకం కింద ఎకరాకు రూ.6000 చొప్పున



అందుకుంటున్నారు. అయితే రెండు విడతలుగా మొత్తం రూ.12000 రైతుల ఖాతాలో జమ చేస్తుంది తెలంగాణ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో రైతు బంధు పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చింది. రైతు భరోసా కింద రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున (రెండు దఫాల్లో) పెట్టుబడి సాయం అందిస్తోంది. రైతు భరోసా పథకం ముఖ్య ఉద్దేశం వ్యవసాయంలో రైతులకు ఆర్థికంగా సాయం అందించడం.

**రైతు భరోసా పథకానికి అర్హులు ఎవరు?...** ఈ రైతు భరోసా పథకానికి అందరు అర్హులు కారు. ఈ పథకం ప్రయోజనం పొందాలంటే తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతు అయి ఉండాలి. అలాగే రైతు కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. అలాగే ఈ పథకం సాయం పొందాలంటే భూమి దరఖాస్తుదారుడి పేరు మీద ఉండాలి. అది కూడా వ్యవసాయానికి అనుకూలమైన భూమి ఉండాలి. ఆ భూమి దరణి పోర్టల్‌లో నమోదై ఉండాలి. అలాగే సాగుకు యోగ్యం కాని భూములు (బీడు భూములు, రాళ్లు రప్పలు, కొండలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, కాల్వలు, వాణిజ్య సముదాయాలకు చెందిన భూములు) ఉన్నవారు రైతు భరోసా పథకానికి అర్హులు కారు. రైతు భరోసా పథకానికి కొత్తగా ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఇక గతంలో రైతుబంధు పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులు ఇప్పుడు మళ్లీ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. వారి వివరాలు ఇప్పటికే ప్రభుత్వ వద్ద ఉంటాయి. కొత్త రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి ప్రస్తుతం ఆన్‌లైన్ దరఖాస్తు సౌకర్యం అందుబాటులో లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే రైతులు తప్పనిసరిగా ఆఫ్‌లైన్‌లో, అంటే నేరుగా మండలంలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారికి లేదా క్లస్టర్ అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం వెబ్‌సైట్ .

**దరఖాస్తు కోసం కావాల్సిన పత్రాలు:** పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ కాపీ పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారం

**ఈ రైతులు ఈ పథకానికి అనర్హులు:** తెలంగాణ రాష్ట్రానికి చెందని రైతులు అనర్హులు. వ్యవసాయ యోగ్యం కాని భూమి ఉన్నవారు.(బీడు భూములు, రాళ్లు రప్పలు ఉన్న భూములు, కొండలు, రియల్ ఎస్టేట్ వెంచర్లలోని భూములు, కాల్వలు, వాణిజ్య సముదాయాలకు చెందిన భూములు) ధరణి పోర్టల్‌లో భూమి వివరాలు నమోదు కాని రైతులు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు. వ్యవసాయం చేస్తూ పెన్షన్ పొందుతున్న కొంత మంది రైతులు అనర్హులు. ఆదాయపు పన్ను చెల్లించే రైతులు. రాజ్యాంగబద్ధమైన పదవులు (ప్రజాప్రతినిధులు) కలిగి ఉన్నవారు. దేవాలయాలు, ట్రస్టులు లేదా ఇతర సంస్థల పేరు మీద ఉన్న వ్యవసాయ భూములకు రైతు భరోసా పథకం వర్తించదు. అయితే పథకానికి సంబంధించిన అర్హత విషయంలో నియమ నిబంధనలు మారుతుండవచ్చు. దరఖాస్తు చేసుకునే ముందు ఈ పథకం పొందేందుకు ఎలాంటి నియమాలు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. తాజా సమాచారం కోసం వ్యవసాయ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలి. లేదా స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించడం మంచిది.

## పోస్టాఫీసులో ఒకేసారి డిపాజిట్ చేస్తే... రూ.1,16,062 లాభం.. బెస్ట్ ఇన్ఫర్మేషన్!

**ప్రస్తుతం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ సంవత్సరానికి 7.7% వడ్డీ రేటును అందిస్తుంది. వడ్డీని ఏటా లెక్కిస్తారు. కానీ మెచ్యూరిటీ సమయంలో (5 సంవత్సరాల తర్వాత) మాత్రమే చెల్లిస్తారు. పెట్టుబడి సమయంలో నిర్ణయించిన వడ్డీ రేటు మొత్తం కాలానికి..**



మీరు హామీ ఇచ్చిన రాబడి, భద్రత కోసం చూస్తున్న పెట్టుబడిదారులైతే పోస్ట్ ఆఫీస్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (చీూజ) ఒక మంచి పెట్టుబడి ఎంపిక. ఈ పథకం భారత ప్రభుత్వం నిర్వహించే పెట్టుబడి పథకం. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం ఏమిటంటే మీరు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ కింద మీ పెట్టుబడిపై పన్ను ఆదా చేసుకోవచ్చు. ఈ పెట్టుబడిపై వచ్చే రాబడి మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి స్వతంత్రంగా ఉంటుంది.

**వడ్డీ రేటు, పన్ను మినహాయింపు:** ప్రస్తుతం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ సంవత్సరానికి 7.7% వడ్డీ రేటును అందిస్తుంది. వడ్డీని ఏటా లెక్కిస్తారు. కానీ మెచ్యూరిటీ సమయంలో (5 సంవత్సరాల తర్వాత) మాత్రమే చెల్లిస్తారు. పెట్టుబడి సమయంలో నిర్ణయించిన వడ్డీ రేటు మొత్తం కాలానికి (5 సంవత్సరాలు) స్థిరంగా ఉంటుంది. చీూజులో సంపాదించిన వార్షిక వడ్డీని తిరిగి పెట్టుబడిగా పరిగణిస్తారు. అందువల్ల చివరి సంవత్సరం తప్ప సెక్షన్ 80జ కింద పన్ను రహితంగా ఉంటుంది.

## రాజధాని రైతులకు రుణమాఫీ..!!

**(మొదటిపేజి తరువాయి)**

కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు.

**జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు: ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్**

రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. రాజధానిలో రెండో విడత భూసమీకరణ సందర్భంగా వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

# ప్రజావేదిక నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన శాసనసభ్యులు.కన్నా

**గాయత్రి వార్తలు**
సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు గురువార బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినీ లకు నోటు పుస్తకాలు పెన్నులు, దుప్పట్లు శాసనసభ్యులు కన్నా లక్ష్మనారాయణ పంపిణీ చేశారు. కన్నా లక్ష్మనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గురువులకు, గ్రామానికి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తరపున అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ అనేది విజయానికి పునాది ఇది సమయపాలన, నియమాలను పాటించడం, స్వీయ-నియంత్రణ మరియు లక్ష్యలపై దృష్టి పెట్టడం వంటి వాటితో కూడి ఉంటుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వనరులు ఉన్నాయి పాఠాలు బోధించే మేధాశక్తి కలిగిన గురువులు ఉన్నారు. ఉపాధ్యాయులుచెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ విద్యార్థులు అంతా దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశకులు కావాలని అన్నారు. ముఖ్యంగా చదువుతోపాటు



క్రీడారంగంలో విద్యార్థినిలు రాణించాలని తెలిపారు.విద్యార్థికి క్రమశిక్షణ, వినయం, జిజ్ఞాస, ధైర్యం ఉండాలి, వీరు తమ చదువును ఆనందిస్తూ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు

# డూడూ బసవన్నల నృత్యాలతో ఇంటి ముంగిట కనువిందు.



పెదకూరపాడు :సంక్రాంతి పండుగ నెలపెట్టిందంటే ఊరూర డూడూ బసవన్నల నృత్యాలతో ఇంటి ముంగిట కనువిందు చేస్తాయి.ఈ ఆనందాన్ని తిలకించి వారు పెట్టే పిడికెడు గింజలతో పొట్టనింపుకొని గంగిరెద్దులవారు దేశ సంచారం చేస్తారు.సంవత్సరంలో 6నెలల కాలం పాటు వివిధ ప్రాంతాలకు గంగిరెద్దులతో కుటుంబ సమేతంగా వలసలు వెళతారు.సంక్రాంతి సమయంలో సాంప్రదాయాలను గుర్తు చేస్తూ ఇంటింటికి తిరిగి సన్నాయి వాయిస్తూ గంగిరెద్దుతో విన్యాసాలు చేస్తారు.

# " స్త్రీ శక్తి " వల్ల మాకు నష్టమే...!



ఏపీఎస్ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. అద్దె పెంచాలంటూ అద్దె బస్సుల యజమానుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.స్త్రీశక్తి పథకం అమలుతో అధిక రద్దీ వల్ల తమపై అదనపు భారం పడుతోందని అద్దె బస్సుల యజమానులు చెబుతున్నారు.. నష్టాలు వస్తోన్న దృష్ట్యా తమకు చెల్లించే అద్దె పెంచాలంటున్నారు. అద్దె పెంచకపోతే ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ అద్దె బస్సులను నిలిపివేయాలని నిర్ణయించారు. ఇదే అంశంపై నేడు ఆర్టీసీ యాజమాన్యానికి అద్దె బస్సుల యజమానుల సంఘాలు సమ్మె నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.

# విద్యుత్ కాంతులతో విరాళాలుతున్న ముగ్గురు రాజుల దేవాలయం

**గాయత్రి వార్తలు**
నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో గురువారం ముగ్గురు రాజుల తిరునాళ్లకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ముగ్గురు రాజుల దేవాలయం విద్యుత్ దీపాలతో వెలుగునీను తుంది. దీంతో అమరావతి- సత్తనపల్లి కాలచక్రా రహదారి పై సందడి వాతావరణం నెలకొంది. గత 28 సంవత్సరాలుగా ఈ మహెూత్సవం డేటా నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా కతోలికులు పెద్దసంఖ్యలో వస్తున్నారు. భక్తులు బాల యేసు సందర్శించి మొక్కులు



తీర్చుకుంటారు. ఈ సందర్భంగా స్థానిక విచారణ గురువులు ఫాదర్ రెవరెండ్ పెంట రాజారెడ్డి మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పండుగ రోజు ప్రత్యేక దివ్య పూజా బలిని 20 మంది విచారణ గురువులతో నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక దివ్య పూజ బలి అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు బాలయ్యేసుకు కొవ్వొత్తులు సమర్పించనున్నారు. అనంతరం కోలాటం, భజన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహెూత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన భారీ బాణాసంచా కాల్చిన అనంతరం గ్రామ పురవీధులలో మేరీమాత విగ్రహంతో పేరు ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఐ సురేష్, ఎస్సై గిరిబాబుల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించనున్నట్లు రాజారెడ్డి, సహాయ గురువు థమస్ తెలిపారు.

# 9న దివ్యాంగుల ఉపకరణాల కోసం ప్రత్యేక క్యాంపు.

**బాపట్ల: జనవరి 8గాయత్రి వార్తలు**
దివ్యాంగుల కోసం 9వ తారీకు పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ లో ఉపకరణాల క్యాంపుకు జరుగుతుందని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.దివ్యాంగులు మీకు కావలసిన ఉపకరణాలు,చెవిటి,



మూగ వారికి మిషన్లు, వికలాంగులకు బ్యాటరీ వాహనాలు బ్లైండ్ ట్రిక్స్ పొందుటకు ఆన్లైన్ చేసుకోవాలన్నారు.

# అయిదవ రోజుకు చేరిన 75 వ శ్రీరామ నామస్మరణ కోటి మహెూత్సవాలు.

**గాయత్రి వార్తలు**
భట్టిప్రోలు మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ అద్దెపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షత్రం లో 75వ శ్రీరామ నామ స్మరణ కోటి వజ్రోత్సవ మహెూత్సవాలు గురువారం నాటికి ఐదవ రోజుకు చేరాయి.ఉదయం గం 4 లకు జై మార్కండేయ భజన భక్త సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రభాత సేవ నిర్వహించారు. ఏడు గంటలకు శ్రీ



కోదండరామ ప్రభువు వారికి సహస్రనామార్చిన పూజ భవన నిర్మాణం విరాళం ఇచ్చిన దాతలకు గోత్రనామాలతో స్వామివారికి పూజలు జరిగాయి.గం 8.లకు శ్రీరామ యజ్ఞాన్ని జరిపారు.యజ్ఞంలో మానేపల్లి జగదీష్ గాయత్రి బట్టు నాంచారయ్య పద్మ బిట్ర శివప్రసాద్ దేవి దంపతులు,లక్కరాజు రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తాతావారి పాలెం కు చెందిన వాకా గోవర్ధన ఆధ్వర్యంలో శ్రీరామ రామ సబ్తాక్షరి పటంతో నగరోత్సవం నిర్వహించారు.రాత్రి 10 గంటలకు లక్ష్మనారాయణ పూజ, పట్టాభిషేక కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. పసుపులేటి శ్రీలక్ష్మ ఆధ్వర్యంలో కోదండరామ భజన భక్త సమాజం హరే నామ కీర్తనలను ఆలపించారు.రాత్రి గం 7 లకు రాజు బుర్రకథ దళం తెనాలి వారిచే బుర్రకథ గానం ఆలపించారు.ఈ కార్యక్రమాలను రామనామ క్షత్రం అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు,కాగిత ఆంజనేయులు,వంగర చలమయ్య సిద్ధాంతి తదితరులు పర్యవేక్షంచారు.

# డ్రగ్స్ వద్దు బ్రో పై యువతకు అవగాహన

**సత్తెనపల్లి:జనవరి 8 గాయత్రి వార్తలు**



డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం సత్తెనపల్లి పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో ఉన్న ఎస్. సి వసతి గృహం (కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సత్తెనపల్లి మండలం న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్ ) సత్తెనపల్లి విజయ్ కుమార్ రెడ్డి సూచనలమేరకు డ్రగ్స్ వద్దు సోదరా, ఓ విద్యార్థి అనే నినాదంతో విద్యార్థులతో మాట్లాడారు.

# వెలుగునీడల బిడ్డలుగా జీవించాలి- ఫాదర్ జై శ్యామ్.



పెదకూరపాడు ముగ్గురు రాజుల దేవాలయంలో గురువారం తిరణాల మహెూత్సవం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు దివ్య పూజా బడిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ దేవదేవుని వెలుగునీడలలో ప్రతి ఒక్కరూ జీవించాలని కోరారు. ప్రేమా విశ్వాసము కలిగి ఉండాలని తనను తాను తగ్గించుకున్న వాడు హెచ్చించబడతాడు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫాదర్ లు ప్రత్యేక పాటలు పాడి ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఫాదర్ జై శ్యామ్, వాక్యోపదేశమిచ్చారు. ఫాదర్ రాజారెడ్డి, ఫాదర్ పుట్టి సుందరరాజు, ఫాదర్ గోవింద రాయన్న, ఫాదర్ మర్రెడ్డి పాల్గొన్నారు. కాలచక్ర రహదారిలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. జాయింట్ విల్ కనువిందు చేసింది. సాయంకాలం వేలాది మంది భక్తులు పాల్గొని కొవ్వొత్తులు సమర్పించారు. రాత్రి 10 గంటలకు బాణ సంచార నిర్వహించి, మరియమ్మ తల్లి తేరు ఊరేగింపు ప్రారంభించారు.

# నరసరావుపేటలో స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక కృషి – ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు

**నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**

నరసరావుపేట పట్టణంలోని స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ఉదయం పరిశీలించారు. స్టేడియంలో చేపడుతున్న పనుల పురోగతిని అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని



అలవర్చుకునేందుకు అనువుగా స్టేడియాన్ని ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నడక, వ్యాయామం, యోగా వంటి కార్యక్రమాలు చేసుకునేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. స్టేడియంలో ట్రాక్‌లు, లైటింగ్, త్రాగునీటి సదుపాయాలు, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ రవికుమార్,అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి సాధన సమితి జాతీయ అధ్యక్షులు పరశురాం

కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం కోరారు. సందర్భంగా గురువారం జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో సమావేశం ఏర్పాటుచేసిన అనంతరం కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పరశురాం , బొల్లి స్వామి లు మాట్లాడుతూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సమావేశాలు



జరుగుతున్న క్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రం ను కలిసి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించేందుకు కృషి చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఆయన వెంటనే స్పందిస్తూ ఆర్బిఐ గవర్నర్. కేంద్ర ఆర్థిక శాఖ వ్యవహారాల మంత్రి కి లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ విషయం అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీకి మెయిల్ ద్వారా, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వ్యవహారాల శాఖ పరిశీలన చేసి ఇది న్యాయమైన కోరిక అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. దీనిని కేంద్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల లో ఉన్న మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు అమలు చేయాల్సిందేనని కోరారు. కానీ ఇంతవరకు కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించడం లేదు. అందువల్ల మార్చి 5న ఢిల్లీ పై దండోరా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2026న జరిగే అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని అమలు చేసే విధంగా మాట్లాడి సపోర్టు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి,ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ.ప్రియాంక తిరుపతి,కొత్తూరు మాజీ సర్పంచ్ మద్దెల నరసయ్య.నాయకులు సుంచు మల్లేశం,నేరువట్ల మహేందర్, నేరువట్ల రవి,బొల్లి నందయ్య, పుల్ల కొల్ల లింగమూర్తి, ఇరుగురాల రాజనర్సయ్య, బొల్లి రాజం,సంఘోమ్ రాజ్ కుమార్,తీగుట్ల ప్రణయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సురక్ష బీమా ఇంటింటికి చేరాలి- ఎంపీడీవో రవికుమార్




ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంపై మండల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు, డ్వాక్రా వివో ఏ లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన చేపట్టారు. బీమా నమోదు చేయించవలసిన బాధ్యత వీరిపై ఉందని ఎంపీడీవో రవికుమార్ అన్నారు. ఏపీఓ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం..

**-కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ హాజరు**

హైదరాబాద్:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టంగా నిలిచింది. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరై జిల్లా కాంగ్రెస్ తరఫున తన ప్రాతినిధ్యాన్ని బలంగా వినిపించారు.
ఈ కీలక సమావేశం టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్ష నటరాజన్ తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, రాబోయే రాజకీయ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటం, ప్రభుత్వ సంక్షమ పథకాలను క్షత్రస్థాయికి తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ కామారెడ్డి జిల్లా పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు.రాష్ట్ర స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు జిల్లా నాయకత్వం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సమావేశం స్పష్టం చేసింది. ఈ సమావేశంలో ఏలే మల్లికార్జున్ చురుకైన పాల్గొనడం కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరింత ఉత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.
55

# కరుడు గట్టిన వైసీపీ వాది

**మండలంలో పట్టున్న లీడర్.... సర్వా శ్రీహరి జనసేనాలో చేరి సంచలన నిర్ణయంతో మండల పార్టీల్లో రాబోయే కాలంలో ఏం జరుగుతుందని ఎదురుచూపు......**
**పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో జనసేనలో చేరిన సర్వ శ్రీహరి దంపతులు**



కుక్కునూరు మండలంలో రోజురోజు రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి.అటు అధికార పార్టీలోనూ ఇటు మాజీ అధికార పార్టీ అయినా కొన్నిఆసక్తికర సంఘటనలు కొనసాగుతున్నాయి. సంచలనానికి మారుపేరు సర్వ శ్రీహరి ఈ పేరు తెలియనటువంటి వాళ్ళు మండలంలో లేరని విషయం అందరికి తెలిసిందే,ఏ విషయాన్ని అయినా నిర్మహమాటంగా మాట్లాడే అరుదైన నాయకుల్లో ఒకరుగా సర్వ శ్రీహరి ఉన్నారు.వైసీపీ పార్టీలో కొనసాగాలేకనో లేక జనసేనకి ఆకర్శితుడై నేడు సంచలన నిర్ణయం తీసుకొని జనసేన పార్టీ లో శ్రీహరి దంపతులు బృందం చేరడం మండలంలో సంచలనం సృష్టించింది.
మున్ముందు జరగబోయే స్థానిక ఎన్నిల్లో ఎటువంటి మార్పులకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే....? ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల జనసేన పార్టీ నాయకులు ములిశెట్టి యుగంధర్ మంత్రి, గోపాలకృష్ణ, గాడిద వెంకటేశ్వర్లు రాఘవులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే కుటుంబ భవిష్యత్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్

**- నర్సంపేటలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో డఫోడిల్స్ పాఠశాల సంపూర్ణ మద్దతు**
**- విద్యతో పాటు విలువలు, బాధ్యతలను నేర్పడమే డఫోడిల్స్ లక్ష్యం - డఫోడిల్స్ పాఠశాల ఛైర్మన్ చింతల నరేందర్..**

నర్సంపేట: రోడ్డు భద్రత పాటిస్తేనే కుటుంబ భవిష్యత్ సురక్షతంగా ఉంటుందని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఈస్ట్ జోన్



డీసీపీ అంకిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.హెల్మెట్ లేకపోతే రైడ్ కాదూ సీటు బెల్ట్ లేకపోతే డ్రైవ్ కాదు అనే నినాదాలతో నిర్వహించిన బైక్ ర్యాలీలో డఫోడిల్స్ పాఠశాల ఛైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బైక్ ర్యాలీని ప్రారంభించిన డీసీపీ అంకిత్ కుమార్, హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు, సీట్ బెల్ట్ వినియోగించిన నాలుగు చక్రాల వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేస్తూ అభినందిస్తూ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూరోడ్డు భద్రత ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యత. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అని అన్నారు.అనంతరం డఫోడిల్స్ పాఠశాల ఛైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూరోడ్డు భద్రత ఒక రోజు కార్యక్రమం కాదూ ఇది జీవితాంతం పాటించాల్సిన బాధ్యత. అందుకే మా డఫోడిల్స్ పాఠశాలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలు అలవాటు చేస్తే సమాజంలో తప్పకుండా మార్పు వస్తుంది. విద్యతో పాటు విలువలు, బాధ్యతలను నేర్పడమే డఫోడిల్స్ లక్ష్యం అని భవిష్యత్తులో కూడా రోడ్డు భద్రత వంటి సామాజిక కార్యక్రమాల్లో డఫోడిల్స్ పాఠశాల ముందుండి పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సీఐ రఘుపతి రెడ్డి, అరుణ్ కుమార్, పోలీస్ శాఖ, డఫోడిల్స్ పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రీటా, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంది పంటను ధ్వంసం చేసిన అడవి జీవరాసులు

**- ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి**




నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన కోరే హుస్సేన్ గ్రామంలోని అడవిఅంచున తన పట్టా భూమి సర్వే నంబర్ 18 మూడు ఎకరాల భూమిలో కంది పంటను సాగు చేయడం జరిగింది గత మూడు నాలుగు రోజులు గా అడవి జీవరాసులైన కడుతులు పందులు కంది పంటను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది ఈ విషయాన్ని రైతు ఫారెస్ట్ అధికారులకు సమాచారం వారు సెక్షన్ ఆఫీసర్ భాగ్యమ్మ గారు వారి బృందం శుక్రవారం ఉదయం చేసిన పంటను పరిశీలించడం జరిగింది దాదాపు మూడు లక్షల విలువ ఉంటుందని వారు అంచనా వేశారు ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని వారు అన్నారు

# మండల సర్పంచ్ ఫోరం ఎన్నిక

**- రేగోడు మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షడిగా పర్వీన్ సుల్తానా చోటు మియా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు**

రేగుడ్ మండలం సర్పంచుల ఫోరం ప్రెసిడెంట్ మరియు కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి మెంబర్ మున్నూరు కిషన్. మండల ప్రెసిడెంట్ దిగంబర్ అధ్యక్షత వహించి ఎన్నికను కొనసాగించారు. ఇందులో భాగంగా...ప్రెసిడెంట్: పర్వీన్ సుల్తానా చోటు మియా వైస్ ప్రెసిడెంట్: కునదొడ్డి ఆనందం జనరల్ సెక్రటరీ: బేగరి పండరి జాయింట్ సెక్రటరీ: ఎల్పుగొండ రవి కుమార్ ట్రెసరర్: ఝున్ఝు సంగనాయక్ గా లను ఎన్నుకోగా
ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా 1.పనిత శివరాజ్ 2.నాగమొల్ల సంగమేశ్వర్ 3.నిర్మలా దర్శన్ 4.నర్సమ్మ మోహన్ రెడ్డి



ఫోరం మెంబెర్స్ గా
1.మున్నూరి సరోజన కిషన్ 2.లావుడ్య సక్కుబాయి పీర్య నాయక్ 3.చాకలి నాగలక్ష్మ నర్సింలు 4.ర్యాకల వీరమ్మ సాంబశివుడు 5.వేముల అపర్ణ సంతోష్ 6.మాల సంగమ్మ జైరాం..లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేంద్ర పాటిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్, మాజీ పిఎస్ఎస్ డైరెక్టర్ శివాజీ పాటిల్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డి మల్లికార్జున్, ఉప సర్పంచ్లు వేల్పుల ప్రవీణ్, బోయిని రమేష్, గంగారెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల మొగిలి కుటుంబానికి ఆర్థిక సహాయం

గ్రేటర్ వరంగల్ బల్దియా పరిధిలోని హనుమకొండ 5వ డివిజన్ దాసరివాడకు చెందిన లింగాల మొగిలి ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ బుధవారం వారి నివాసానికి వెళ్లి కీర్తిశేషులు లింగాల మొగిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.